


# కరపత్రం

SINCE 2014

ఆదివారం జూన్ 15 2025 | సంపుటి :0 | సంచిక :240 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం

తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.



మిగతాది 2లో







## హైటెక్స్‌లో సినీ సందడి

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



మిగతాది 2లో

### గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

02

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల నిధులు మంజూరు

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది.




మిగతాది 2లో

## హరీశ్‌రావు వాదనలు నిరాధారం.. తప్పుదారి పట్టించేలా ఉన్నాయి: మంత్రి ఉత్తమ్



ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. "గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయి. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సే. కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు.



## జీ–7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

కెనడా జరగనున్న జీ-7 సదస్సుకు ప్రధాని హాజరుకానున్నారు. ఆ తరువాత సైప్రస్, క్రొయేషియా దేశాల్లోనూ ఆయన పర్యటించనున్నారు.

02

## ఇప్పటికైనా కళ్లు తెరవండి..

### గోదావరి-బనకచర్లను అడ్డుకోండి: హరీశ్‌రావు

- కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.



మిగతాది 2లో

## కాళేశ్వరం కమిషన్ ఎదుట కాకమ్మ కథలు చెప్పారు: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.



మిగతాది 2లో

## విమాన ప్రమాదం.. రూ.25 లక్షల చొప్పున అదనపు సాయం: ఎయిరిండియా




బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎయిరిండియా .. వారి తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు గాను రూ. 25లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.

మిగతాది 2లో

# రక్తదాతలకు సన్మానం




**మెట్ పల్లి కరపత్రం ప్రతినిధి జూన్ 14 :**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృతిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్, ఐ ఎంఏ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్, ఐ ఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి సన్మానించడం జరిగింది. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్ మాట్లాడుతూ.. 18 సంవత్సరల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఐఎంఏ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించడం జరిగింది.

## నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**పినపాక కరపత్రం ప్రతినిధి జూన్ 14 :**




అశ్వాపురం : మండలం లో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణపురం, మిట్టగూడెం, బట్టీల గుంపు, అమ్మగారిపల్లి, జగ్గారం , అమేర్ధ పంచాయతీలలో కోటి రూపాయల విలువగల అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం మండలంలో ఎన్ఆర్ఈజిఎస్ 2024-25 గ్రాంట్ క్రింద మంజూరైన 2.65 కోట్ల రూపాయల తో నిర్మించిన సీసీ రోడ్ల కు గాను శనివారం సుమారు ఒక కోటి రూపాయల విలువగల సీసీ రోడ్ల ను ప్రారంభించిన శాసనస భ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గనికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని పనులు ప్రారంభించ డం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు పంచాయతీరాజ్ డి.ఈ వెంకటేశ్వర్లు,ఏ.ఈ చారి, నెల్లిపాక పిఏసిఎస్ అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్, భూరెడ్డి వెంకట రెడ్డి, ఖదీర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. ఈనెల 11న రాత్రి మోర్తాడ్ గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ మసీద్ ఏరియా నుండి తన కార్ లో వెళుతునడగా మార్గం మధ్యలో మసీద్ దగ్గర రోడ్డు పై బైక్ నిలిపి ఉన్న మహమ్మద్ షాహాబాజ్, అబ్దుల్ మజర్ లను బైక్ తీయమని అడుగాగ వారిద్దరూ సురేష్ ని భూతు మాటలు తిట్టి అతని పై బైక్ ఎత్తివేసి, రాడ్ తో తలపై కొట్టారని తెలిపారు. అదే సమయంలో అక్కడ ఉన్న ఇంకొందరు వ్యక్తులు వారిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ని కొట్టారు అని పేర్కొన్నారు. రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఇచ్చిన పిర్యాదు మేరకు మోర్తాడ్ ఎస్ఐ బి. విక్రమ్ కేసు నమోదు చేసి విచారణ చేసి దాడి చేసిన వారని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. నిజామాబాదు పోలీస్ కమిషనరెట్ పరిధిలో ఎవ్వరయిన భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించిన వారిపై పూర్తి స్థాయి నిఘా వ్యవస్థ" ఉంటుందని ప్రతీ ఒక్కరు తమ నడవడికను మార్చు కోవాలని, లేని యెడల వారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖాపరంగా శాంతియుత వాతావారణం కొరకై నిర్విరామంగా కృషి జరుగుతుందని, ప్రజల సహకారం అత్యంత ప్రధానమైనదని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారం ఎవ్వరికైనా తెలిసిన మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు. డయల్ 100 స్పెషల్ బ్రాంచ్ నంబర్: 87126-59777,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ :08462-226090 లకు సమాచారం

## తిరుమలలో శుక్రవారం రికార్డు స్థాయిలో శ్రీవారి భక్తులకు దర్శనం

మొదటిపేజీ తరువాయి
తిరుమల: తిరుమలలో నిన్న (శుక్రవారం) రికార్డు స్థాయిలో భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. సాధారణంగా శుక్రవారం అభిషేక సేవ ఉండటంతో భక్తులకు దర్శన సమయం రెండు.. మూడు గంటలకు పైగా తగ్గుతుంది. దీంతో ఆరోజు కేవలం 60వేల నుంచి 65 వేల మంది భక్తులు మాత్రమే స్వామివారిని దర్శించుకుంటారు. అయితే, ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో, వివిధ తితిదే విభాగాల సిబ్బంది సమన్వయంతో ఈ ఏడాది మే, జూన్‌లో శుక్రవారాల్లో సాధారణం కంటే అదనంగా 10వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం లభించింది. వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో భక్తుల తాకిడి మే 15 నుంచి విపరీతంగా పెరిగింది. శుక్రవారాలైన మే 23న 74,374 మంది, మే 30న 71,721 మంది, జూన్ 6న 72,174 మంది, జూన్ 13న 75,096 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్టు తితిదే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## కాళేశ్వరం కమిషన్ ఎదుట కాకమ్మ కథలు చెప్పారు: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయటపడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు.
"కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా? తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలి. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం" అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

# జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశంలో జూన్ 15-16 తేదీల్లో పర్యటించనున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మొదటి భారత ప్రధాని మోదీనే. పర్యటనలో భాగంగా సైప్రస్ అధ్యక్షుడితో ఆయన చర్చలు జరపనున్నారు. దీనితోపాటు వ్యాపారవేత్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవడం, మధ్యధరా ప్రాంతంతో భారత్ సంబంధాల బలోపేతం, యూరోపియన్ యూనియన్‌లతో సంబంధాలను మరింత పటిష్టం చేసే విధంగా ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా కెనడాకు వెళ్తారు. ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జూన్ 16-17న కననాస్కిస్‌లో జరగనున్న జీ-7 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనడం వరుసగా ఆరోసారి. ఇందులో భాగంగా జీ-7 దేశాధినేతలతో సమావేశం కానున్నారు. జీ-7 దేశాలలోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం, క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు.
తిరుగు ప్రయాణంలో భాగంగా జూన్ 18న మోదీ ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్ల నిధులు మంజూరు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన గద్దర్ ఫౌండేషన్ (%+ఘుఎఘుతీ ఖీశీబఅఎ్‌ఱశీఅ%) కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. గద్దర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ తరఫున ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

## విమాన ప్రమాదం..

### రూ.25 లక్షల చొప్పున అదనపు సాయం: ఎయిరిండియా

మొదటిపేజీ తరువాయి
అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదంలో ఒక్కరు మినహా అందులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎయిరిండియా. వారి తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు గాను రూ.25లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. టాటా గ్రూపు ప్రకటించిన రూ.కోటి పరిహారానికి ఇది అదనమని పేర్కొంది."ఇటీవల విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఎయిరిండియా సంఘీభావం తెలుపుతోంది. కష్టకాలంలో సాయం అందించేందుకు క్షేత్రస్థాయిలో మా బృందాలు తమ వంతు కృషి చేస్తున్నాయి. బాధిత కుటుంబాల తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు వీలుగా రూ.25లక్షల చొప్పున మధ్యంతర సాయం అందిస్తుంది. టాటా సన్స్ ప్రకటించిన రూ.కోటి పరిహారానికి ఇది అదనం" అని ఎయిరిండియా ఓ ప్రకటనలో పేర్కొంది. అంతకుముందు ఈ ప్రమాదంపై టాటా గ్రూపు ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ స్పందిస్తూ.. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ అండగా ఉంటుందన్నారు. సంస్థ తరఫున రూ.1 కోటి అందజేయడంతోపాటు గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా భరిస్తామన్నారు.
ఇదిలాఉంటే, అహ్మదాబాద్ విమానంలో మొత్తం 242 మందికిగాను ఒక్కరు ప్రాణాలతో బయటపడగా.. 241 మంది చనిపోయారు. వీరితోపాటు విమానం కూలిన చోట మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలో ఉన్న వైద్య విద్యార్థులు, పలువురు స్థానికులు కూడా కన్నుమూశారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 270కు చేరుకుంది. మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి, వారి కుటుంబీకులకు అందజేసే ప్రక్రియ కొనసాగుతోంది.

# హైటెక్స్‌లో సినీ సందడి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

### సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్ తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

మొదటిపేజీ తరువాయి
గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

# ఇప్పటికైనా కళ్లు తెరవండి..

## గోదావరి-బనకచర్లను అడ్డుకోండి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు."బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే .. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి-బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్‌రావు తెలిపారు.

## నేను నాన్నను అయితే తప్ప తెలియలేదు

# నాన్నా నీ విలువ

రామ్ సంకుల, రీసెర్చ్ అనలిస్ట్,
అశ్వారావుపేట, ఖమ్మం..



అవును... నేను ఆ స్థాయికి వెళితేగాని తెలియలేదు నాన్న విలువ.ఆయన పడే కష్టం. ఆయన పడే భాధ. ఆయన చేసే త్యాగం. అసలు ఇన్ని భాధ్యతలు అంత సక్రమంగా ఎలా నిర్వర్తించగలిగాడు అనే ఆలోచన వస్తేనే ఆశ్చర్యంగా ఉంటుంది.నాన్న చేయి పట్టుకుని నేర్పిన నడక, వొళ్ళో కూర్చో పెట్టుకుని చెప్పిన మాటలు, వీపు మీద వేసిన దెబ్బలు, పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎంత దోహదపడతాయో మాటల్లో చెప్పలేము.ఎపుడు వెళతాడో ఎటు వెళతాడో తెలీదు. సాయంత్రానికి నలిగిపోయిన చొక్కాతో వచ్చి, మరక అంటిన జేబులో డబ్బు తీసి అమ్మ చేతికి ఇస్తాడు. ఆడి అలిసిపోయి నిద్ర పోతున్న పిల్లల ముఖాలు చూసి అప్పటి వరకు పడ్డ కష్టాన్ని మరిచిపోయి నవ్వుతాడు. నాన్నకు ఇది అంతం లేని జీవన చక్రం. నాన్నలా ఉండటం నిజంగా కష్టం.అందుకే, నాన్న అనే పదం, అందరూ మోయలేని ఒక బరువు, అందరూ నిలబెట్టుకోలేని పరువు, అందరూ తీసుకోలేని ఒక భాధ్యత, అందరికీ దొరకని ఒక అదృష్టం, అందరూ పొందలేని ఒక గౌరవం, అందర్నీ వరించని ఒక వరం, అందరూ పెట్టుకోలేని ఒక బిరుదు, అందరూ నిర్వర్తించలేని ఒక పదవి. ఇలా రాసుకుంటూ పోతే ఒక పేజీ కాదు ఒక పుస్తకం కూడా సరిపోదు. గది లోపల భార్య పురిటినొప్పులతో అరుస్తుంటే, ఆందోళన చెందుతూ ఆసుపత్రి బయట అటు ఇటూ తిరిగి, ఎక్కడో చిన్నగా వినపడ్డ తన బిడ్డ ఏడ్పు విని, ఆనందంతో నాలుగు కన్నీటి చుక్కలు కార్చి, తన ప్రపంచానికి నాన్న అనే ఓ గొప్ప రాజుని చేసి, నెత్తిన కిరీటాన్ని పెట్టిన తన బిడ్డని ముద్దాడి, విశ్వాన్ని జయించినంత ప్రశాంతంగా పడుకుంటాడు నాన్న.

ఆ క్షణం నుంచి నిలుపుదల లేని యంత్రంలా నిరంతరం శ్రమిస్తూనే ఉంటాడు. కాలి గిట్టలు అరిగిపోయి రక్తం కారుతున్నా, చెర్నాకోలా దెబ్బలు వీపు మీద మోత మోగిస్తున్నా, మెడ మీద కాణీ బలవంతంగా కిందకు తొక్కుతున్నా, ఎలాంటి బెదురు లేకుండా బండిని లాక్కు పోతున్న మొండి ఎద్దులా నాన్న తన భాధ్యతల్ని మోస్తూనే ఉన్నాడు.అనంత సముద్రంలో ఆటు పోట్లను తట్టుకుంటూ పోయే ఓడలా అందరి జీవితాలను తన భుజాల పైన వేసుకుని ఒక్కడే వెళతాడు.తన కోసం అనే స్వార్ధాన్ని ఇసుక రేణువు అంత అయినా లేకుండా నిస్వార్ధంగా జీవితాన్ని పిల్లల కోసం అంకితం చేసిన త్యాగ జీవి నాన్న.కష్టం కాలి గోటి దగ్గరకు కూడా రాకుండా ఎదురు నిలబడి కాపాడే యోధుడు నాన్న. పిల్లలు ఎదిగి నిలబడటానికి లోపల వెన్నెముక ఉంటే, వాళ్ళు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, నిలబడటానికి బయట ఉండే వెన్నెముక నాన్న.ఖండాలు దాటి పోయి పిల్లలు విజయాలు సాధిస్తుంటే ఇంట్లో ఓ మూలన కాలు మీద కాలు వేసుకుని కూర్చుని మీసం మేలేస్తూ నవ్వుతాడు నాన్న.

**- కొడుకో కూతురో గెలిచినపుడు వాళ్ళ నాన్నగా తన ఫోటో పేపర్లో వస్తే చూసుకుని ఎగిరి గంతేసే అమాయకుడు నాన్న**

నాన్న స్థానం ఎంత గొప్పది అంటే దానికి ప్రత్యామ్నాయం లేదు. ఇంకోకర్ని నాన్న అని పిలవలేరు. అసలు ఒప్పుకోరు.అంత పవిత్రమైన నాన్న పదవి పొందాలంటే ఎంతో అదృష్టం చేసుకుని ఉండాలి. డబ్బు ఉన్నా లేకున్నా నాన్న స్థానం ఒకటే.తనకి ఆ స్థానం ఇచ్చిన పిల్లలు తనలా కష్ట పడకుండా ఉన్నతంగా బతకాలి అని నాన్న పడే వేదన ఎవరికీ తెలియదు.నాన్న ఆలోచన అర్ధం కాదు. అర్ధం అయ్యేసరికి బహుశా నాన్న ఉండక పోవచ్చు. అలా జరిగితే వాళ్ళంత దురదృష్టవంతులు ఇంకొకరు ఉండరు.తన విశ్రాంత సమయాన్ని తెలుసుకుని జాగ్రత్తగా చూసుకోవడం పిల్లలుగా అందరి భాధ్యత. ప్రేమతో ముద్దాడిన నాన్న నోటికి ఓ ముద్ద అన్నం పెట్టడం, తన గుండెలపై పడుకో బెట్టుకున్న నాన్నకు ఓ మంచం ఇవ్వడం, తాను ఇంట్లో ఉండకపోయినా పిల్లలకు ఇల్లు ఇచ్చిన నాన్నకు ఇంట్లో ఓ చోటు ఇవ్వడం, ఓపిక ఉన్నంతవరకు సంపాదిస్తూ పిల్లలతో గడిపే సమయం పొందలేని నాన్నతో కలిసి ఉండటం అందరి కర్తవ్యం. అదే ఆయనకు ఇచ్చే గౌరవము, గుర్తింపు. ఆ వయసులో అంతకన్నా ఎవరూ ఇంకేం చేయలేరు.

నాన్న నా కిరీటం..
నాన్న హృదయం నా సింహాసనం.
నాన్న మనస్సు నా సామ్రాజ్యం...
- నాన్న నా పరమాత్మ

## నామినేటెడ్ పదవుల్లో పెరికలకు ప్రాధాన్యం ఇవ్వాలి



**- పెప్సీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్**

**కరపత్రం ప్రతినిధి-వరంగల్:**
ఎమ్మెల్సీ నియామకాల్లో, మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించి, కామారెడ్డి డిక్లరేషన్ అమలు దిశగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెరిక కులానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ సంఘాలలో, రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పెప్సీ) జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విజ్ఞప్తి చేసారు. శనివారం సాయంత్రం శంకర్ నగర్ కాలనీ లోని పెప్సీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పెప్సీ, జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విచ్చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 20నియోజకవర్గాల్లో మంచిర్యాల, హుజుర్ నగర్, కోదాడ, సూర్యాపేట, ములుగు, వరంగల్ తూర్పు, భూపాల్ పల్లి, పరకాల, పాలకూర్తి, సిద్దిపేట, జూబ్లీహిల్స్, ఎల్బీ నగర్, ఉప్పల్, హుజురాబాద్, హుస్నాబాద్, రామగుండం, పెద్దపల్లి తదితర నియోజకవర్గాల్లో ప్రభావితం చేయకలిగే బలం ఉన్న పెరిక కులానికి ప్రాతినిధ్యం ఉన్న నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వలేదన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ కేటగిరిల్లో అర్హత కల్గిన స్వసంఘీయులకు అవకాశం కల్పించాలని సమావేశం తీర్మాణం చేసింది. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర న్యాయ సలహాదారులు గుమ్మళ్ల మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, చింతం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ముడిదే వెంకటేశ్వర్లు, వరంగల్ కోశాధికారి బోళ్ల వీరప్రతాప్, పెప్సీ నాయకులు ఆవిరే వెంకటేశ్వర్లు, సందసాని నరేశ్, బేరే కేదారి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా గౌతమ్ పొట్రు బాధ్యతల స్వీకరణ



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా నియమితులైన గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## "దళిత సేవారత్న" అవార్డును అందుకున్న "దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు:

**- దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు గొప్పవి:**
**- చేసిన సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు:**
**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్:**





**కరపత్రం ప్రతినిధి రామగుండం జూన్ 14:**
పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు "దళితసేవా రత్న" అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు జూన్ 14న రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ కరోనా విపత్కర సమయంలో నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా , వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కుల కార్యకర్తగా, అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ ....అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజసేవకు 24ి7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 33వ వార్షికోత్సవ ఆహ్వానము

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 14**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 33 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ జమ్మికుంట మున్సిపల్ 18 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ స్వస్తిశ్రీ విశ్వావసునామ సం?ర జ్యేష్ట బఒఎ సప్తమి తేది 18-6-2025 బుధవారం రోజున ఉదయం 6-00 గంటలకు నిత్యారాధన,ఉదయం గంఒఎ 6-30 ని?లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనము, ఋత్విగ్వరణం, పుణ్యాహవాచనము, స్థాపిత మంటపారాధన, అంకురార్పణ.ఉదయం గంఒఎ 8-30 ని?లకు అగ్నిప్రతిష్ట, గణపతి హెూమము, సుబ్రహ్మణ్య, రుద్ర హెూమములు, నవగ్రహ హెూమము, శ్రీ హనుమాన్ మూలమంత్ర హవనము, బలిప్రధానము, పూర్ణాహుతి,ఉదయం





10-00 గంటలకు 108 కళశములచే శతఘటాభిషేకము, పంచామృతాభిషేకము, కుంభాభిషేకము, ప్రోక్షణ, నూతనవస్త్రాలంకరణ, సహస్ర నాగవళ్ళి దళార్చన, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనము తదనంతరం ఋత్విక్ పండిత సన్మానము జరుపబడును.మధ్యాహ్నం 1-00 గంటకు అన్నప్రసాద వితరణ.నోట్: 1516/-రూ?లు చెల్లించిన వారికి రాగి కళశం మరియు శేషవస్త్రము ఇవ్వబడును.కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ భక్తాంజనేయ స్వామి మరియు పరివార దేవతల ఆశీస్సులు పొందగలరని కోరుచున్నాము.

బొద్దుల రవీందర్ ఆలయ వ్యవస్థాపక కమిటిఅధ్యక్షులు : 9989948555 వేముగంటి విజయభార్గవశర్మ శేషం వరప్రసాద్ ఆలయ అర్చకులు గారిచే నిర్వహించబడును.9849827941 శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటి-కొత్తపల్లి.

## పెద్దపల్లి రూరల్ ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు:

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
పెద్దపల్లి పట్టణం లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లేశం ను శనివారం రాఘవాపూర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి తిరుమల్, కల్వల రామస్వామి లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ, మంథని బాలురు




గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు, రియల్ ఎస్టేట్ సోల్లు రఘుపతి, కుమ్మరి సాగర్, బొంకూరి సాగర్, కల్వల అమన్ కుమార్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతిని అందించింది

**- వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధి హనుమంతు వెల్లడి**

**- ఇదే ఒరవడితో ముందుకెళ్తామని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**





సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రెటరీగా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కలెక్టర్ గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్రజొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్ధవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తిస్తూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్నఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు ఉద్యోగ సంఘాల జె ఏ సి చైర్మన్ అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు



**మహబూబాబాద్ కరపత్రం ప్రతినిధి జూన్14:**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ ప్రస్తుత రాజకీయాలు, డోర్నకల్ నియోజవర్గ అభివృద్ధికి మరింతగా పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరానని తెలిపారు

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పలు పరామర్శలు



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ రూరల్ నియోజక వర్గం నిజామాబాద్ రూరల్ మండల కేంద్రంలోని గంగస్థాన్ ఫేజ్ 2 లోని రంజిత్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందినందున వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి,వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాలూర్ గ్రామంలోని పట్వారి లక్ష్మణ్ మరణం చెందినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా ఉంటామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ గ్రంథాలయం చైర్మన్ మార చంద్రమోహన్ , ఎ ఎమ్ సి డైరెక్టర్ బాగారెడ్డి, రూరల్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఉమ్మాజీ నరేష్, ఒకటవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు భోజన్న, కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెూం గార్డ్ రామస్వామికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల కరపత్రం ప్రతినిధి జూన్ 14 :**

పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న



రామస్వామిని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందరని అన్నారు.సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు , ఆర్ఎస్ఐ సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవు

**బోథ్ కరపత్రం ప్రతినిధి జూన్ 14 :**

జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ, నేరడిగొండ పోలీస్ స్టేషన్ ల 2 కేసులు నమోదు,ఇద్దరి అరెస్ట్, రిమాండ్.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేయబడు తుంది. ఇలాంటి చర్యలను తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం ద్వారా ప్రత్యేక దృష్టి.ఇచ్చోడా సీఐ బండారి రాజు.శనివారం అన్నారు.ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్ వాడకం ఇంటర్నెట్ వాడకం పెరిగిపోయిన సందర్భంగా యువకులు మంచి మార్గంలో కాకుండా చెడు మార్గంలో పయనిస్తూ వక్ర బుద్ధితో చెడు అలవాట్లను అలవర్చుకుంటున్నారని అందులో భాగంగానే చైల్డ్ పోర్న్ వీడియోలను ఇతరులకు పంపిస్తూ పైశాచిక ఆనందంలో మునిగి తేలుతున్నట్టు యువత సక్రమమైన మార్గంలో పయనించాలని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు. శనివారం ఇచ్చోడ సిఐ బండారి రాజు ఒక ప్రకటన విడుదల చేస్తే, ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం మరియు ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతు/న్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ మరియు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు నమోదు చేయడం జరిగింది.పోర్న్ వీడియోలు చూడటం, వాటిని తయారు చేయడం, పంపిణీ చేయడం మరియు ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తి చేయడమే కాకుండా, మహిళలు మరియు పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయి. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుంది మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుంది.



జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా నిందితులను గుర్తించి, వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 13 వ తారీకున సాయంత్రం 6 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఒక వ్యక్తి నిందితుడు ఠాకూర్ సూర్య సింగ్ అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందని, అదేవిధంగా నేరేడుగొండ పోలీస్ స్టేషన్ నందు కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియా నందు అప్లోడ్ చేసిన కారణంగా అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి మరియు ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రాజీమార్గమే రాజమార్గం.



**మెట్ పల్లి కరపత్రం ప్రతినిధి జూన్ 14:**

కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో జాప్యాన్ని నివారించడానికి ఇరు పార్టీలు రాజీ పడటం ఉత్తమం అని అన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, డివిజనల్ పోలీస్ అధికారి ఎ. రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ లోక్ అదాలాత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, సంకోజీ తనూజ, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## ఇంటర్ బోర్డ్ గుర్తింపు ఉన్న కళాశాలలో చేరాలి

**- జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్**



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల,తల్లిదండ్రులు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ సూచించారు. ఇంటర్ బోర్డ్ గుర్తింపు ఉన్న కళాశాలలో చేరాలని రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలకు అఫ్లియేషన్ గుర్తింపు ఉందా లేదా అని స్పష్టం గా తెలుసుకొని మాత్రమే విద్యార్థిని, విద్యార్థులను చేర్పించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మోసపోకుండా కళాశాలకు గుర్తింపు ఉందా లేదా అని తెలుసుకొని మాత్రమే అడ్మిషన్ తీసుకోవాలని స్పష్టం చేశారు. అఫ్లియేషన్ లేని జూనియర్ కళాశాలలో చేరిన తర్వాత ఇంటర్మీడియట్ బోర్డుకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి కరపత్రం ప్రతినిధి జూన్14:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతోందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని దంతాలపల్లి, నరసింహులుపేట, మరిపెడ మండలాలలో పర్యటించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన పత్రాలను లబ్ధి దారులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ దృక్పథానికి ప్రతీక. గృహ హక్కు ప్రతి పేద కుటుంబానికి చేరాలన్నదే మా సంకల్పం. ఇది మన మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారి కల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కలను నిజం చేస్తోంది," అని పేర్కొన్నారు.లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి, గ్రామస్థుల సమస్యలను సమీక్షించడం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. ఈ పథకం కింద వందలాది కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటుండటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేసి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన టి.వినయ్ కృష్ణారెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. పోలీస్ కమిషనర్ ను నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వాగతిస్తూ అభినందించాడు.

